ANDHRA CEMENTS LIMITED
Subsidiary of SAGAR CEMENTS LIMITED

Ref. ACL.SE:2024

19th July, 2024

| | |
|---|---|
| The Manager<br>Listing Department<br>**National Stock Exchange of India Ltd**<br>Exchange Plaza, C-1, G-Block<br>Bandra-Kurla Complex, Bandra (E),<br>Mumbai – 400051<br>**NSE Symbol: ACL** | The Manager<br>Listing Department<br>**BSE Limited**<br>25th Floor, New Trading Ring,<br>P J Towers, Dalal Street, Fort<br>Mumbai – 400 001<br>**BSE Scrip Code - 532141** |

Dear Sirs,

**Re: Submission of New Paper Publications – Financial Results – 30th June, 2024**

We are pleased to submit the News Paper Publications published on 19th July, 2024 in regard to the un-audited Financial Results for the quarter/ 3 months period ended 30th June, 2024, which were approved by the Board of Directors at their meeting held on 18th July, 2024.

This is for your kind information and records.

Thanking you,

Yours truly,
**For ANDHRA CEMENTS LTD**

**G. TIRUPATI RAO**
**COMPANY SECRETARY**
**M. No. F2818**

Encl; As Above

**Regd. Office & Works :** Durga Cement Works, Durgapuram, Srinagar Post, Dachepalli Mandal, Palnadu District, A.P - 522414.
Phone: +91 8649-257441 / 42 | Fax: +91 8649-257428
**Vizag Unit :** Visakha Cement Works, Parlupalem Village, Durganagar Post, Visakhapatnam - 530029, A.P.
**Corporate Office :** Plot No.111, Road No.10, Jubilee Hills, Hyderabad - 500033, Telangana, India.
Phone : +91-40-23351571, 23351572 Fax : +91-40-23356573
Website: www.andhracements.com | E-mail: investorcell@andhracements.com | CIN: L26942AP1936PLC002379 | GSTIN: 37AABCA9263D2ZQ

# డీఎస్సీ ఖాళీలను భర్తీ చేయాలి

### లోకేష్‌కు విజ్ఞప్తి చేసిన విలీన మండలాల అభ్యర్థులు

**అమరావతి, ఆంధ్రప్రభ:** రాష్ట్రవిభజన భాగంగా తెలంగాణ నుంచి ఏపీలోకి విలీనమైన ఏడు మండలాలలో ఖాళీగా ఉన్న 119 డీఎస్సీ పోస్టులను భర్తీ చేయాలని విలీన మండలాలకు చెందిన 2008 డీఎస్సీ అభ్యర్థులు విద్యా శాఖ మంత్రి లోకేష్‌ను విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు చింతూరు, వరరామచంద్రాపురం, ఏటపాక మండలాలకు చెందిన అభ్యర్థులు గురువారం లోకేష్ లేఖ రాశారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014 అనుసరించి మండలాలను తెలంగాణ లోని ఖమ్మం జిల్లా నుంచి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో కలిపిన సంగతి తమకు విధితమే. గత ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా డీఎస్సీ 2008 అభ్యర్థులకు ఎంటిఎస్ ప్రాతిపదికన ఉద్యోగాలు కేటాయించారు. కాని ఆ ఉద్యోగాలలో ఈ ముంపు మండలాలను మినహాయించారు. ఈ 7 మండలాల అభ్యర్థులు 70:30 బీఈడీ, డీఈడీ నిష్పత్తిలో ఉద్యోగాలు కోల్పోయారు. దీనిపై అప్పటి తూర్పు గోదావరి కలెక్టర్ కిరణ్ కుమార్ ప్రత్యేకంగా నోటిఫికేషన్ జారీ చేసి సంబంధించిన ఫైల్‌లను డీఈవో కాకినాడ, స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్ ఇబ్రహీంపట్నం వారికి పంపారు. అప్పటినుండి నేటివరకు ఆ పోస్టులను భర్తీ చేయలేదు. గత ప్రభుత్వం వీరిని పట్టించుకోకపోవడంతో మంత్రి నారా లోకేష్‌కు లేఖ రాశారు. ఈ 7 మండలాలలోని 119 ఖాళీలను తమకు కేటాయించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# మిలటరీ కళాశాలలో దరఖాస్తులకు ఆహ్వానం

**అమరావతి, ఆంధ్రప్రభ:** రాష్ట్రీయ ఇండియన్ మిలటరీ కళాశాలలో 8వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తూ ఏపీపీఎస్సీ అధికారులు గురువారం నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. 8వ తరగతిలో చేరదలిచే బాలురు, బాలికలు సెప్టెంబరు 30వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ. 555, జనరల్ విద్యార్థులు రూ. 600 చొప్పున దరఖాస్తు ఫీజు ఆన్‌లైన్ ద్వారా చెల్లించాలన్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి విజయవాడ కేంద్రంగా డిసెంబరు 1వ తేదీన రాత పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు.

# ఆగమశాస్త్ర పరీక్షలకు దరఖాస్తులు

### తుది గడువు సెప్టెంబర్ 20

**అమరావతి, ఆంధ్రప్రభ:** ఆంధ్రప్రదేశ్ దేవదాయశాఖ ఆధ్వర్యంలో ఆగమ పరీక్షలు-2024 కింద వైదిక, స్మార్త, పాంచరాత్ర, వైఖానస, తంత్రసార, వీరశైవ, చాత్తాద శ్రీ వైష్ణవ, గ్రామ దేవత ఆగమములో ప్రవేశ, వర, ప్రవరస్థాయిలకు పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆగమ పరీక్షల కంట్రోలర్, దేవదాయశాఖ అదనపు కమిషనర్ కే.రామచంద్ర మోహన్ తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన చేస్తూ అభ్యర్థులు ప్రకటన తేదీకి 16 ఏళ్లు నిండి ఉండటంతో పాటు కనీసం ఐదో తరగతి ఉత్తీర్ణత, తత్సమానమైన విద్యా పరిజ్ఞానం కలిగి ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి సంబంధిత సంస్థలు, గురువుల నుంచి తీసుకున్న ధృవీకరణ పత్రం జతపరచాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. అభ్యర్థులు సెప్టెంబర్ 20లోగా దేవాదాయశాఖ అధికారిక వెబ్‌సైట్‌లోని అర్చక పరీక్షల విభాగానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు రుసుముగా రూ.వంద చెల్లించాల్సి ఉంటుందని రామచంద్ర మోహన్ పేర్కొన్నారు.

40 ఏళ్లు నిండిన అభ్యర్థులకు రాత పరీక్ష నుంచి మినహాయింపు ఇవ్వనున్నట్లు పేర్కొంటూ వయస్సు ధృవీకరణ పత్రం గెజిటెడ్ అధికారితో సర్టిఫై చేసి జతపరచాల్సి ఉంటుందన్నారు. 40 ఏళ్లలోపు వయస్సున్న వారు తప్పనిసరిగా మౌఖిక, రాత పరీక్షరాయాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. కాగా వర, ప్రవర పరీక్ష రాసే అభ్యర్థులు గెజిటెడ్ అధికారిచే ధృవీకరించబడిన ప్రవేశ, వర పరీక్షల యోగ్యతా పత్రాలను దరఖాస్తుతో పాటు జతచేయాల్సి ఉంటుందని రామచంద్ర మోహన్ పేర్కొన్నారు.

# 17 యూనివర్శిటీలకు ఇన్‌చార్జ్ వైస్ ఛాన్స్‌లర్స్ నియామకం

**అమరావతి, ఆంధ్రప్రభ:** రాష్ట్రంలోని 17 యూనివర్శిటీలకు ఇన్‌చార్జి వైస్ ఛాన్స్‌లర్‌లను నియమిస్తూ ఉన్నత విద్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ ఉత్తర్వులు జారీ చేశారు. చిప్పాడ అప్పారావు - తిరుపతి శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటి, బి. అనిత - శ్రీకృష్ణ దేవరాయ, అనంతపురం, గొట్టపు శశిభూషణ్ రావు - విశాఖ ఆంధ్రయూనివర్శిటీ, కంచర్ల గంగాధర్ - గుంటూరు నాగార్జున యూనివర్శిటీ, హెచ్.సుదర్శన్ - జెఎన్‌టియు అనంతపురం, వి. ఉమా - శ్రీపద్మాలయ విశ్వవిద్యాలయం తిరుపతి, డి. రాజ్యలక్ష్మి - జెఎన్‌టియు గురజాడ (విజయనగరం), కె.వి.ఎస్.జి. మురళి కృష్ణ - జెఎన్‌టియు కాకినాడ, వై. శ్రీనివాసరావు - ఆదికవి నన్నయ్య యూనివర్శిటీ రాజమహేంద్రవరం, సారంగ విజయ భాస్కరరావు - విక్రమపురి యూనివర్శిటీ నెల్లూరు, ఆర్. శ్రీనివాసరావు - కృష్ణా యూనివర్శిటీ మచిలీపట్నం, ఎన్‌టికె నాయక్ - రాయలసీమ యూనివర్శిటీ కర్నూలు, ఎమ్. దొరస్వామి - ద్రావిడ యూనివర్శిటీ కుప్పం, జి. విశ్వనాథ కుమార్ - వైఎస్సార్ ఆర్కిటెక్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్శిటీ కడప, డీవీఆర్ మూర్తి - ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ఒంగోలు, పఠాన్ షేక్ షావల్లి ఖాన్ - అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్శిటీ కర్నూలు, కె. కృష్ణా రెడ్డి - యోగి వేమన యూనివర్శిటీ కడప. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు వీరు ఇన్‌చార్జిగా కొనసాగాలని ఉత్తర్వులలో పేర్కొన్నారు.

# ఎంబీబీఎస్ ఫీజులపై పునరాలోచనా చేయాలి

**అమరావతి, ఆంధ్రప్రభ:** గత సంవత్సరం నుండి ప్రారంభం అయిన 5 ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో 107, 108 జిఓలు రద్దు చేస్తామని ఇచ్చిన హామీ అమలు చేసి, పాత ఫీజు విధానాన్ని కొనసాగించాలనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ కోరింది. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కె. ప్రసన్న కుమార్, ఎ. అశోక్ ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్మాణం ప్రారంభించిన 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో 5 కళాశాలలకు గత విద్యాసంవత్సరం ఎన్ఎంసి అనుమతులు ఇచ్చిందన్నారు. వైసీపీ ప్రభుత్వం ఎన్నడూ లేని విధంగా మూడు భాగాలుగా ఫీజును నిర్ణయించిందని తెలిపారు. వాటిలో బి కేటగిరి (సెల్ఫ్ ఫైనాన్స్) రూ.12లక్షలు, సీ కేటగిరి (ఎన్నారై) రూ. 20లక్షలుగా ఖరారు చేసారని అన్నారు. ఈ విధానంపైన అనేక విమర్శలు వచ్చినా, విద్యార్థులు పలు రూపాల్లో విన్నవించిన గత ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరించి పెడచెవిన పెట్టిందన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై పున:ఆలోచన చేయాలని కోరారు. ఇచ్చిన హామీకి అనుగుణంగా 107, 108 రద్దు చేయాలని, ప్రతిభగల పేద విద్యార్థులకు కొత్త వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్ సీట్లను కేటాయించాలని వారు కోరారు.

# డిపార్ట్‌మెంటల్ టెస్ట్ హాల్‌టికెట్లు విడుదల

**అమరావతి, ఆంధ్రప్రభ:** ఈ నెల 28వ తేదీ నుంచి జరుగనున్న డిపార్ట్‌మెంటల్ టెస్ట్ పరీక్షల హాల్ టికెట్లను నేటి నుంచి ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచనున్నట్లు ఏపీపీఎస్సీ అధికారులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని 16 జిల్లాల నుంచి 33,603 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. ఈ నెల 28 నుంచి ఆగష్టు 2వ తేదీ వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు నేటి నుంచి ఆన్‌లైన్ ద్వారా హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.

# డ్రగ్స్ నియంత్రణపై అవగాహన సదస్సులు

**అమరావతి, ఆంధ్రప్రభ :** ఆంధ్రప్రదేశ్‌ను డ్రగ్స్‌రహిత రాష్ట్రంగా తీర్చి దిద్దడానికి 26 జిల్లాల్లో సమావేశాలు, అవగాహనా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఏపీ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనలు మేరకు ఇటీవల కాలంలో బాలలు మీద జరుగుతున్న దురదృష్టకర సంఘటనలు దృష్ట్యా అన్ని శాఖల సమన్వయం, భాగస్వామ్యంతో డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చి దిద్దడానికి కమిషన్ చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు. బాలల కోసం పనిచేస్తున్న ముఖ్య శాఖలైన పోలీసు, విద్యా శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, ఎక్సైజ్ శాఖ, సాంఘిక సంక్షేమశాఖ, పంచాయతీరాజ్, మున్సిపల్, మహిళా శిశు సంక్షేమ శాఖ, రైల్వే, రవాణా శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, స్వచ్ఛంద సేవా సంస్థలకు సంబంధించి అధికారులు, అనధికారులు ఆధ్వర్యంలో గ్రామ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో అవగాహన కార్యక్రమాలు, నిరంతర పర్యవేక్షణ చర్యలు చేపడతామన్నారు. రాష్ట్రంలో ప్రతీ జిల్లాలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన అమలుజరుగుతున్న జాయింట్ యాక్షన్ ప్లాన్ మేరకు సమావేశాలు నిర్వహించడం, పురోగతిని విశ్లేషించడం జరుగుతుందని తెలిపారు. ప్రత్యేక కౌన్సెలింగ్, పునరావాస కేంద్రాలు, రీ ఎడిక్షన్ కేంద్రాల ఏర్పాటుతో పాటు పాఠశాలలు, కళాశాలలు, పునరావాస కేంద్రాలు, వసతి గృహాల్లో మనస్తత్వ వేత్తల నియామకం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

# ఏపీఐఐసీలో ప్రక్షాళన షురూ

**• కంపెనీ సెక్రటరీ శివారెడ్డి సరెండర్? • త్వరలో మరికొందరిపై వేటుపడే అవకాశం • కదులుతున్న ఈవోటీల అవినీతి డొంక.. ఆంధ్రప్రభ ఎఫెక్ట్**



**అమరావతి, ఆంధ్రప్రభ:** ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (ఏపీఐఐసీ)లో ప్రక్షాళన షురూ అయింది. కంపెనీ సెక్రటరీ (సీఎస్) శివారెడ్డిని సరెండర్ చేస్తూ ప్రిన్సిపల్ సెక్రటరీ యువరాజ్ ఆదేశాలు ఇచ్చినట్లు అత్యంత విశ్వసనీయంగా తెలుస్తోంది. ఏపీఐఐసీలో అవినీతి జలగలు శీర్షికన ఈనెల 8వ తేదీన 'ఆంధ్రప్రభ'లో ప్రచురితమైన కథనంపై ప్రిన్సిపల్ సెక్రటరీ దృష్టిసారించారు. ఇందులో భాగంగానే ఏళ్ళ తరబడి తిష్టవేసిన శివారెడ్డిని సరెండర్ చేసినట్లు సమాచారం. ప్రిన్సిపల్ సెక్రటరీ యువరాజ్ హిట్‌లిస్ట్‌లో మరి కొందరు అధికారులు ఉన్నారని త్వరలోనే వారిపై కూడా వేటు పడనున్నట్లు అత్యంత విశ్వసనీయంగా తెలుస్తోంది. వేల కోట్ల రూపాయల వ్యాపార లావాదేవీలు నిర్వహించే ఏపీఐఐసీలో కేవలం ఒకేఒక్క కంపెనీసెక్రటరీగా శివారెడ్డి చక్రం తిప్పారు. ఆర్థిక లావాదేవీలు, టెక్నికల్, లీగల్ హోల్‌అండ్ సోల్ అన్నీ ఆయన కనుసన్నల్లోనే నడిచాయన్నది బహిరంగ రహస్యం. నిబంధనల ప్రకారం ఏపీఐఐసీకి ముగ్గురు కంపెనీ సెక్రటరీలు ఉండాల్సి ఉండగా ఒక్కడితో పాలన సాగించడంపై తీవ్ర విమర్శలున్నాయి.

ఎక్స్ టెన్షన్ ఆఫ్ టైం (ఈఓటీ)ల పేరుతో సాగుతున్న అమ్యామ్యాల వ్యవహారం రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి వెళ్లినట్లు తెలుస్తోంది. దీనిపై పరిశ్రమల శాఖ మంత్రి భరత్ నివేదిక కోరినట్లు తెలుస్తోంది. గడిచిన ఐదేళ్ళ కాలంలో ఏం చేసినా అడిగేవాళ్ళు లేకపోవడంతో ఏపీఐఐసీలో అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించారనే ఆరోపణలు బలంగా ఉన్నాయి. ఏపీఐఐసీ ద్వారా పారిశ్రామికవేత్తలకు భూ ములు కేటాయించే సమయంలో డీపీఆర్‌ను క్షుణ్ణంగా పరిశీలించడంతో పాటు, బ్యాంక్ రుణ పరపతి ఎంత ఉంది, ఇండస్ట్రీ నిర్వహణ సామర్థ్యం ఉందా, ఇండస్ట్రీ ఏర్పాటు చేసే ప్రాంతంలో కార్మికుల లభ్యత ఉంటుందా? లేదా అన్న విషయాలను పరిశీలించిన తరువాతే భూ కేటాయింపులు జరపాల్సి ఉండగా, అధికారులు అడ్డుగోలుగా భూ కేటాయింపులు చేసేశారు. భూ కేటాయింపులకు సంబంధించి నిర్దేశిత నగదు మొత్తం చెల్లించేం దుకు గడువు కావాలంటూ పలువురు పారిశ్రామికవేత్తలు ఈవోటీలకు దరఖాస్తు చేయడం దానికి ఆమోదముద్ర వేయడం ద్వారా కొందరు అధికారులు దండిగా సంపాదించారనే అభియోగాలు ఉన్నాయి. గడిచిన ఐదేళ్ళలో ఏపీఐఐసీ ఈవోటీల జాబితాను క్షుణ్ణంగా పరిశీలిస్తే అక్రమాలు లెక్క తేలతాయన్న వాదనలు వినిపిస్తున్నాయి. తాజా పరిణామాల నేపథ్యంలో ఏపీఐఐసీ లోని అక్రమార్కుల్లో వణుకు మొదలైంది.

# మీడియాను దూషించడం సిగ్గుచేటు

**• విజయసాయిరెడ్డిపై మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజం • పేర్ని నాని ఆస్తుల చిట్టా మా దగ్గర ఉంది.. అన్నింటిపై విచారణ జరుగుతుంది: మంత్రి కొల్లు రవీంద్ర**



**కృష్ణా జిల్లా , ప్రభన్యూస్ బ్యూరో:** వైసీపీ రాజ్యసభ ఎంపీ విజయసాయిరెడ్డి పై రాష్ట్ర గనులు, ఎక్సైజ్ శాఖా మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. ఆయనపై వచ్చిన ఆరోపణలపై సమాధానం చెప్పలేక మీడియా వాళ్లని అసభ్యపదజాలంతో దూషించారని, సామాజిక బాధ్యతతో పనిచేస్తున్న మీడియాను దూషించటం సిగ్గుచేటని మంత్రి కొల్లు వ్యాఖ్యానించారు. గురువా రం మచిలీపట్నంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ శాంతిపై ఆమె భర్త మదన్‌మోహనే స్వయంగా ఫిర్యాదు చేశారని, ఈ క్రమంలోనే ఆ శాఖ కమిషనర్ ఆమెను విధుల నుంచి తొలగించార న్నారు. అయితే ఈ ఫిర్యాదులు, ఆరోపణలపై విజయ సాయి రెడ్డి విశాఖపట్నం వరకు పరుగెత్తికెళ్లి అక్కడ ప్రెస్‌మీట్ పెట్టి అందరినీ బెదిరించాలని చూశారన్నారు. త్వరలో రాష్ట్ర ప్రభుత్వం పడిపోతుందంటూ విజయసాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలపై మంత్రి కొల్లు ఘాటుగా స్పందించారు. 'మధ్యంతర ఎన్నికలు వస్తాయా? ప్రభుత్వం పడిపో తుందా? చేయాల్సిన పాపాలన్నీ చేశావు... ఒక కుటుంబాన్ని రోడ్డున పడేశావు... దానికోసం మీడియా, మీడియా ప్రతినిధులపై సిగ్గుచేటుగా మాట్లాడావు... దానికి ఖచ్చితంగా మూల్యం చెల్లించు కుంటారు... ఒకొక్కరు పిచ్చి పట్టి మాట్లాడుతున్నా రు. అందరి చిట్టాలు మా దగ్గర ఉన్నాయి. ఎవరినీ వదలిపెట్టే పరిస్థితి లేదు' అని మంత్రి హెచ్చరించారు. రాష్ట్రప్రజలకు మంచి పరిపాలన అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అహర్నిశలూ శ్రమిస్తుంటే వైసీపీ వాళ్లు కళ్లు మూసుకుపోయి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేర్నినాని డబ్బు మదంతో కళ్లు మూసుకుపోయి మాట్లాడుతున్నారన్నారు. పేర్ని నాని ఆస్తుల చిట్టా తమ వద్ద ఉందని, ఎక్కడ ఏ ఆస్తి ఉన్నా అన్నింటిపై విచారణ జరిపి, అంతా బయటకు లాగుతామని స్పష్టం చేశారు. నెల రోజుల పాలనలో ప్రజలకు ఉచిత ఇసుక అందించామని, డీఎస్సీ వేశామని, భూహక్కు చట్టాన్ని రద్దు చేశామని అయినా సరే..ఏమీ చేయనట్లు వైసీపీ నేతలు మాట్లాడటం సిగ్గుచేటని మంత్రి రవీంద్ర అసహనం వ్యక్తం చేశారు.

# వైసీపీ ప్రభుత్వం అండతోనే ఎర్రమట్టి దిబ్బలు విధ్వంసం

**• అధికారుల సహకారంతోనే సహజ వనరులు దోపిడీ • తక్షణమే కాపాడకపోతే అధికారులపై కేసులు వేస్తాం • జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి**




**విశాఖపట్నం,ఆంధ్రప్రభ బ్యూరో:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలోనే ఎర్రమట్టి దిబ్బల విధ్వంసం, సహజ వనరుల దోపిడీకి తెర తీశారని అయితే అందుకు అధికారుల సహకారం కూడా ఉండడంతో యథేచ్ఛగా ఇప్పటికీ అక్కడ అక్ర మ తవ్వకాలు జరుగుతున్నాయని, ఇందుకు అధి కారులే బాధ్యత వహించాలని ఇక మీదట ఉదాసీనత వహిస్తే అధికారులపై కేసులు వేస్తామని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రముఖ పర్యావరణ వేత్త బొలిశెట్టి సత్యనారాయణ హెచ్చరించారు. గురువారం విశాఖ పౌర గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో బొలిశెట్టి మాట్లాడుతూ, జాతీయ గనుల మంత్రిత్వశాఖ దేశంలో ప్రముఖ జ్యూయలాజికల్ హెరిటేజ్ ప్రాంతాలు జాబితాను సిద్ధం చేసిందని, ఈ జాబితాలో మొత్తం 32 ప్రాంతా లు గుర్తించారన్నారు. వాటిని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు సంరక్షించి నిర్వహణ చేయాలని 2016 మార్చి 9న కేంద్రం ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఏపీలో నాలుగు ప్రాంతాలను చారిత్రాత్మక, ప్రాచీన ప్రాంతాలుగా గుర్తించడం జరిగిందన్నారు. అందులో అత్యంత ముఖ్యమైనదిగా విశాఖ ఎర్ర మట్టి దిబ్బలను పేర్కొన్నారన్నారు. అయితే ఎర్రమట్టి దిబ్బలను రక్షించి, వాటి బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వాలే తీసుకోవాలని మినిస్టరీ ఆఫ్ మైనింగ్స్ తెలియజేసిందన్నారు. అటువంటి ఎర్రమట్టి దిబ్బలను ధ్వంసం చేస్తూ దోచుకుంటుంటే చూస్తూ ఊరుకునే ప్రసక్తి లేదన్నారు. పర్యావరణ రక్షణ విషయంలో పార్టీలకు అతీతంగా సంఘటితముగా ఉండవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ వారసత్వ సంపద వినాశనానికి ప్రభుత్వ అధికారులే బాధ్యత వహించవలసి ఉంటుందన్నారు. శ్రీకాకుళం నుండి అమరావతి వరకు మొత్తం ప్రాంతం ఒకప్పుడు బౌద్ధ క్షేత్రంగా విరజిల్లిందన్నారు. దీనిపై సమగ్ర అధ్యయనం చేసి ఆ క్షేత్రాలను గుర్తించి వెలుగులోకి తెస్తే అది ఒకపెద్ద బౌద్ధ పర్యాటక క్షేత్రంగా మారుతుందనీ, ఈ ఎక్కువ పర్యాటకం వలన రాష్ట్రానికి విలువైన ఆదాయం సమకూరుతుందన్నారు. 2002లో జీవ వైవిధ్య చట్టం తీసుకొచ్చారన్నారు. ఈ చట్టం 2004 నుంచి అమలులో ఉందని, దాని ప్రకారం జీవ వైవిధ్యాన్ని నాశనం చేసే అధికారం ఏ ప్రభుత్వానికి లేదన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఈ ఎర్రమట్టి దిబ్బలను ధ్వంసం చేసిందన్నారు. ఈ ధ్వంసం చేసిన ఎర్రమట్టి దిబ్బలలో వున్న ఆక్రమణలను తొలగించాలన్నారు. తాజాగా ఇక ఎర్రమట్టి దిబ్బల ప్రాంతంలో ఎటువంటి నిర్మాణాలు చేపట్టేందుకు తాము అంగీకరించబోమన్నారు. ఇప్పటికే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు సైతం ఇందుకు సంబంధించిన వివరాలను తెలియజేశామన్నారు. ఎర్రమట్టి దిబ్బలను తక్షణమే జియో హెరిటేజ్ ప్రాంతంగా ప్రకటించి, దాని చుట్టూ 30 నుంచి 50 మీటర్లు /100 మీటర్లు బఫర్ జోన్ ఏర్పాటు చేసి, పరిరక్షిస్తేనేగాని భవిష్యత్ పదిలంగా ఉండదని హెచ్చరించారు.

జనసేన పార్టీ కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ మాట్లాడుతూ ఎర్రమట్టి దిబ్బలు దక్కించు కోవడానికి గత వైకాపా ప్రభుత్వ హయాంలో 1100 ఎకరాలు కాస్త 120 ఎకరాలుకు కుదించారన్నారు. జి.వి.ఎం.సి.కి రెండు సార్లు ఫైల్ పెడితే, 118/ఏ సర్వే నెంబరు మీద 2022 జి.వి.ఎం.సి. స్థానిక భీమిలి ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ అప్పీలు చేస్తే షార్ట్ ఫైలుగా రాశారన్నారు. రక్షణశాఖ సమీపంలో ఉండడం వలన యన్.ఓ.సి. కావాలని జి.వి.ఎం.సి. అడిగిందినీ, జి.వి.ఎం.సి. అధికారులు ఆ ఫైల్‌ను వెనక్కు పంపిన పనులు ఆపలేదన్నారు. గత 6 నెలలుగా అక్కడ పనులు జరుగుతున్నాయనీ. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్‌లు ఇప్పటికే ఎర్రమట్టి దిబ్బలపై స్పందించారన్నారు. ప్రభుత్వ అధికారులను పంపి పనులను నిలుపుదల చేసారన్నారు. మాజీ మంత్రి గుడివాడ అమర్ నాధ్ విస్సన్నపేట, వైకాపా కార్యాలయం దగ్గర స్వీయచిత్రాలు దిగితే మంచిదని మూర్తియాదవ్ ఎద్దేవా చేశారు.

# ఆస్తిలో వాటా ఇవ్వలేదని.. తండ్రిపై తనయుడి ఘాతుకం



**మదనపల్లె,టౌన్ ,ప్రభన్యూస్ :** తండ్రిని ఉద్ధరించడానికి తనయులు పుడతారు అంటారు పెద్దలు తన లోకమంతా పిల్లలే అని వారి భవిష్యతుకు బంగారు బాటలు వేయాలని ప్రతి తండ్రి కోరు కోవడం సహజం కానీ దీనికి భిన్నంగా జరిగితే తండ్రి పాలిట తనయుడే కాలయముడై వెంటపడి హతమార్చితే సరిగ్గా అదే జరిగింది అన్నమయ్య జిల్లా మదనపల్లిలో ఆస్తిలో తనకు వాటా ఇవ్వలేదని కొన్నాళ్లుగా అదురు కోసం వేచి చూసిన తనయుడు తన తండ్రిని ఏకంగా కారుతో గుద్ది చంపేసిన ఘటన వెలుగు చూసింది. ఈ విషాదకర సంఘటన బుధవారం రాత్రి మదనపల్లెలో చోటుచేసుకుంది. పట్టణంలోని నీరుగట్టువారిపల్లె రామాలయంవీధికి చెందిన చిన్నరెడ్డెప్పరెడ్డి(65)వడ్డీ వ్యాపారి. ఈయనకు భార్య చంద్రకళ, రఘునాథరెడ్డి, శంకర్ రెడ్డి అనే కుమారులు ఉన్నారు. రఘునాథరెడ్డి గతంలో ఓ ప్రైవేటు కళాశాల లెక్చరర్ గా పనిచేస్తుండగా, శంకర్ రెడ్డి కర్ణాటక రాష్ట్రం బెంగళూరులో సాఫ్ట్ వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. ఉద్యోగం పోగొట్టుకొని ఖాళీగా ఉన్న రఘు నాథరెడ్డి ఆన్ లైన్ ట్రేడింగ్ ద్వారా వ్యాపారాలు నిర్వహిస్తూ రూ.16లక్షలు అప్పులు చేశాడు. సకాలంలో అప్పులు చెల్లించకపోవడంతో రుణదాతల నుంచి వేధింపులు ఎక్కువయ్యాయి. ఈక్రమంలో ఆస్తిలో వాటా ఇవ్వాలని కొద్దిరోజులుగా తండ్రిని వెంటపడుతున్నట్టు సమాచారం. దీంతో ఇద్దరి మధ్య ఆస్తి వివాద గొడవలు పెరిగిపోయాయి. తాను ఇబ్బందుల్లో ఉన్న తన వాటా ఆస్తి తనకు ఇవ్వలేదని రఘునాథ రెడ్డి తన తండ్రిపై కక్ష పెంచుకున్నాడు. ఇదిలా వుండగా బుధవారం సాయంత్రం చిన్నరెడ్డప్పరెడ్డి స్థానిక బైపాస్ రోడ్డులో వాకింగ్ చేస్తుండగా పథకం ప్రకారం రఘునాథరెడ్డి కారుతో ఢీకొట్టి హత్య చేసినట్టు పోలీసు విచారణలో బయట పడింది.

అనంతరం రఘునాథరెడ్డి తన తండ్రి మృతదేహాన్ని తీసుకెళ్లి వీవర్స్ కాలనీలో పడేసి, ఘటనపై కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి చెప్పాడు. వారు పోలీసులకు సమాచారం అందించడంతో హత్య ఉదంతం వెలుగులోకి వచ్చింది. సమాచారం అందుకున్న టూటౌన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి ఘటనపై ఆరా తీశారు. ఆస్తిలో వాటా ఇవ్వలేదనే కక్షతో రఘునాథరెడ్డి తన తండ్రిని హత్య చేశాడని చిన్న కుమారుడు శంకర్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఘటన మదనపల్లెలో కలకలం రేపింది. కేసుదర్యాప్తు చేస్తున్నట్లు టూటౌన్ పోలీసులు చెప్పారు.

# మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లికి బెయిల్ నిరాకరణ

### తీర్పు వెల్లడించిన గుంటూరు 4వ అదనపు జిల్లా జడ్జి



**గుంటూరు లీగల్, ప్రభన్యూస్:** పల్నాడు జిల్లా మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి ఈవిఎం ధ్వంసం , కారంపూడి సిఐపై దాడిచేసిన రెండు వేరు వేరుకేసుల్లో గురువారం బెయిల్ నిరాకరిస్తూ గుంటూరు 4వ అదనపు జిల్లా జడ్జి శరత్‌బాబు తీర్పును వెల్లడించారు. ఈ రెండు కేసులలో ప్రభుత్వం తరుపున న్యాయవాది వాదనలతో ఏకిభవించి పిన్నెల్లికి బెయిల్ మంజూరు చేసినట్లేతే సాక్షులను ప్రభావితం చేసి భయాభ్రంతులకు గురిచేస్తాడని, ఇంకా కొంతమంది నిందితులను అరెస్ట్ చేయాల్సి ఉందని ప్రస్తుతం రెండుకేసులు విచారణ దశలో ఉన్నాయని, ఇంకా విచారణ పూర్తి కాలేదని అని వాదించిన మీదట న్యాయమూర్తి మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి బెయిల్ పిటిషన్‌ను కొట్టివేశారు.

# ప్రతిభకు పట్టం కట్టండి

### పేద విద్యార్థుల నష్టం కలిగించే జీవోలు రద్దు చేయండి

### ఎక్స్ అకౌంట్లో సీడబ్ల్యూసీ సభ్యుడు రఘువీరారెడ్డి డిమాండ్



**శ్రీ సత్యసాయి, ప్రభన్యూస్ బ్యూరో :** రాష్ట్రంలో వైద్య విద్యలో ప్రతిభకు పట్టం కట్టాలని సీడబ్ల్యూసీ సభ్యుడు ఎన్ రఘువీరారెడ్డి డిమాండ్ చేశారు. పేద విద్యార్థులకు నష్టం కలిగించే విధంగా గత ప్రభుత్వ జీవో 107, 108లను తక్షణం రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎక్స్ అకౌంట్లో ఆయన పోస్ట్ చేశారు. గత ప్రభుత్వం వైద్య కళాశాలలో 50 శాతం సీట్లు యాజమాన్యం కూడా కింద కేటాయిస్తూ జీవో 107, 108 తీసుకురావడం జరిగింది అన్నారు. ఇందుకు అప్పటి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతిపక్ష పార్టీలన్నీ కూడా మాట్లాడాయి. ప్రధానంగా టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఇతర ప్రతిపక్షాలన్నీ కూడా ప్రభుత్వ జీవోలను తీవ్రంగా వ్యతిరేకించాయి. ఈ విషయమై ఇదివరకే రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ కూటమి ప్రభుత్వం అధినేత చంద్రబాబుకి తాను లేఖ సైతం రాసినట్లు రఘువీరారెడ్డి స్పష్టం చేశారు. పేద విద్యార్థులకు వైద్య కళాశాలలో తగిన న్యాయం జరగాలంటే ప్రతిభ ఆధారంగా సీట్ల కేటాయింపు జరగాలన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు తక్షణం స్పందించి జీవో 107, 108 లను వెంటనే రద్దు చేయాలని ఇందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సైతం స్పందించాలని రఘువీరారెడ్డి కోరారు.

# టార్గెట్ల పేరుతో వీఆర్వోలపై ఒత్తిడి తగదు

### రాష్ట్ర వీఆర్వోల సంఘం అధ్యక్షుడు భూపతిరాజు

**అమరావతి, ఆంధ్రప్రభ:** రాష్ట్రంలో పనిచేస్తున్న గ్రామ రెవెన్యూ అధికారులను అధికారులు టార్గెట్లు పేరుతో ఇబ్బందులకు గురిచేయటం తగదని రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్ర రాజు స్పష్టం చేశారు. సుమోటో క్యాస్ట్ సర్టిఫికెట్లు విషయంలో ఉన్న లోపాలను రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, సీసీఎల్ఏ అధికారుల దృష్టికి తీసుకెళ్లామని, కింది స్థాయిలో వాస్తవ పరిస్థితిని తెలుసుకోకుండా వీఆర్వోలను టార్గెట్ల పేరుతో అధికారులు ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత వారం నుండి కౌలు కార్డులకు సంబంధించి, గతంలో ఉన్న టార్గెట్లు పెంచి ఇప్పుడు తిరిగి కౌలు రైతుల కార్డులపై కూడా టార్గెట్లు ఫిక్స్ చేసి రోజు అధికారులు ఇబ్బందులు పెడుతున్నారన్నారు. గత ప్రభుత్వం సుమోటో క్యాస్ట్ సర్టిఫికెట్లు పేరుతో ఇంటిం టికి వెళ్లి అధికారులను ఎన్నికల ప్రచారానికి వినియోగించిందని గుర్తుచేశారు. తరువాత దీన్ని నిలిపివేశారన్నారు. మళ్లీ ఇప్పుడు గత 15 రోజుల నుండి ఏదైతే అప్పట్లో వీఆర్వో లాగిన్ కు పంపిన సర్టిఫికెట్స్ అన్ని వెంటనే క్లియర్ చేయాలని అధికారులు ఒత్తిడి చేయటం సమంజసం కాదన్నారు.గత ప్రభుత్వంలో కూడా ఇలా తప్పులు చేయించి కేవలం అంకెలు గారడీకి మాత్ర మే అన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో టార్గెట్ల పేరుతో ఒక చిన్న గ్రామానికి కూడా సుమారు 200 కౌలు కార్డులు ఇవ్వాలని అధికారులు ఒత్తిడి చేస్తున్నారని, పెద్ద గ్రామాలకు అయితే కొన్ని వందల టార్గెట్లు పెట్టి కౌలు కార్డులు ఇవ్వాలని టార్గెట్లు పెట్టి డేటా కొట్టాలని ఇబ్బందులు పెట్టడం వల్ల తప్పులు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. భవిష్యత్తులో అసలు రైతుకి తెలియకుండా మేం కౌలు రైతులకు కౌలు కార్డులు ఎంటర్ చేస్తే తరువాత లిస్ట్ చూసుకుని మాకు తెలియకుండా కౌలు కార్డులు ఎలా ఇచ్చారని ఇబ్బంది పెట్టి కొంత మంది రైతులు కోర్టుకెళ్లడం కూడా జరుగుతోందన్నారు. దీనిపై ప్రభుత్వం సత్వరమే స్పందించాలని ప్రభుత్వ ఉ ద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎం. అప్పలనాయుడు డిమాండ్ చేశారు.

# రైల్వే భూముల అభివృద్ధికి చర్యలు

**అమరావతి, ఆంధ్రప్రభ:** రాష్ట్రంలోని తిరుపతి జిల్లా రేణిగుంట వద్ద 5,532 చదరపు మీటర్ల రైల్వే భూమిని లీజుకు ఇచ్చేందుకు రైల్వే శాఖ నిర్ణయించింది. రేణిగుంట జంక్షన్ రైల్వేస్టేషన్ సమీపంలో సదరు భూమిని 45 ఏళ్లపాటు లీజుకు ఇవ్వనున్నట్లు రైల్ ల్యాండ్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఆర్ఎల్డీఏ) ప్రకటించింది. ఈ మేరకు బిడ్‌లను ఆహ్వానిస్తూ ఇ-బిడ్‌ను సమర్పించడానికి ఈనెల 18 తేదీ ఆఖరి గడువుగా నిర్ణయించింది. చెన్నై-అనంతపురం (ఎన్‌హెచ్ -716)పై రేణిగుంటలోని తిరుపతి ఎయిర్‌పోర్ట్ రోడ్డులోని కమర్షియల్ ల్యాండ్‌గా గుర్తించిన ఈ సైట్ ప్రాంతం 5,532.00 చ.మీ కాగా బిల్ట్ అప్ ఏరియా 7,502.42 చ.మీ అని, రిజర్వ్ ధర 6.77 కోట్లు అని ఆర్ఎల్‌డిఏ తెలిపింది. రేణిగుంట రైల్వే స్టేషన్‌కు సమీపంలో ఈ భూమి ఉండడం, ప్రధానమైన రేణి గుంట జంక్షన్ స్టేషన్ అరక్కోణం జంక్షన్, కాట్పాడి జంక్షన్ నుండి తిరుపతి మెయిన్ మీదుగా బ్రాంచ్ లైన్లను కలిగి ఉంది. కడప-గుంతకల్, గూడూరు- విజయవాడ, తద్వారా వివిధ ప్రాంతాల నుండి ప్రయాణీకుల రద్దీని కలిగి ఉన్నందున రిటైల్ షాపింగ్ కాంప్లెక్స్ లేదా హాస్పిటాలిటీ సదుపాయాన్ని అభివృద్ధి చేయడానికి ఈ రైల్వే భూమి అనువైనదిగా రైల్ ల్యాండ్ డెవలప్‌మెంట్ అథారిటీ వైస్ ఛైర్మన్ మనోజ్ గార్గ్ తెలిపారు. కాగా ఇప్పటికే అనంతపురం జిల్లా ధర్మవరంలో రైల్వే భూమిని లీజుకు ప్రకటించింది.


## ఆంధ్రా సిమెంట్స్ లిమిటెడ్

CIN: L26942AP1936PLC002379

నమోదిత కార్యాలయం: శ్రీ దుర్గా సిమెంట్ వర్క్స్, శ్రీ దుర్గాపురం, శ్రీనగర్ పోస్ట్, దాచేపల్లి మండలం, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522 414,
వెబ్‌సైట్: https://www.andhracements.com ఇమెయిల్ ఐడి : investorcell@andhracements.com

**జూన్ 30, 2024తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల యొక్క నివేదిక**

₹ లక్షలలో

| క్ర. సం. | వివరములు | ముగిసిన త్రైమాసికం 30-06-2024 (ఆడిట్ చేయనివి) | ముగిసిన త్రైమాసికం 31-03-2024 (ఆడిట్ చేయనివి) (నోట్ 3 చూడండి) | ముగిసిన త్రైమాసికం 30-06-2023 (ఆడిట్ చేయనివి) | ముగిసిన సంవత్సరం 31-03-2024 (ఆడిట్ చేసినవి) |
|---|---|---|---|---|---|
| 1. | మొత్తం ఆదాయం | 6,339 | 9,184 | 1,320 | 26,811 |
| 2 | నికర లాభం /(నష్టం) కాలానికి పన్ను మరియు మినహాయింపదగిన ఐటెంలకు ముందు | (3,608) | (2,967) | (3,762) | (12,168) |
| 3 | నికర లాభం /(నష్టం) కాలానికి పన్నుకు ముందు అయితే మినహాయింపదగిన ఐటెంలకు తర్వాత | (3,608) | (2,967) | (3,762) | (10,689) |
| 4 | నికర లాభం /(నష్టం) కాలానికి పన్ను మరియు మినహాయింపదగిన ఐటెంలకు తర్వాత | (2,359) | (1,878) | (2,466) | (6,561) |
| 5 | మొత్తం సమగ్ర ఆదాయం కాలానికి (కాలానికి లాభం/(నష్టం) (పన్ను తరువాత ) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత) చేరి ఉన్నది) | (2,360) | (1,879) | (2,466) | (6,562) |
| 6 | చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖవిలువ రూ.10/- ప్రతి వాటాకు) | 9,217 | 9,217 | 9,217 | 9,217 |
| 7 | రిజర్వులు (గత సంవత్సరం యొక్క ఆడిట్ చేసిన ఆస్తి అప్పుల పట్టికలో చూపిన విధముగా రీవాల్యుయేషన్ రిజర్వులు మినహా) | - | - | - | 20,464 |
| 8 | ప్రతి వాటాకు ఆర్జనలు (రూ. 10/- చొప్పున) (కొనసాగుతున్న మరియు నిలిపివేయబడిన కార్యకలాపాల కొరకు ) | | | | |
| | (ఎ) బేసిక్ | (2.56) | (2.04) | (2.68) | (7.12) |
| | (బి) డైల్యూటెడ్ | (2.56) | (2.04) | (2.68) | (7.12) |
| | | వార్షికం కానివి | వార్షికం కానివి | వార్షీకరించబడినవి | వార్షీకరించబడినవి |

గమనిక :

1. ఆంధ్రా సిమెంట్స్ లిమిటెడ్ ("ది కంపెనీ") యొక్క పైన తెలిపిన ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీ చే సమీక్షించబడిన విధంగా జులై 18, 2024న జరిగిన వారి సమావేశం వద్ద డైరెక్టర్ల బోర్డుచే ఆమోదించబడినవి. జూన్ 30, 2024తో ముగిసిన త్రైమాసికం కొరకు పరిమిత సమీక్ష కు సంబంధించి కంపెనీ యొక్క చట్టబద్ధమైన ఆడిటర్లు మార్పు చేయని అభిప్రాయాన్ని వ్యక్తీకరించారు .
2. పైన తెల్పిన ఆడిట్‌చేయని ఆర్థిక అంశాలు సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియు డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 మరియు 52 క్రింద స్టాక్ ఎక్ఛేంజ్‌లతో దాఖలైన జూన్ 30, 2024తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక నమూనా. జూన్ 30, 2024తో ముగిసిన త్రైమాసికం కొరకు కంపెనీ యొక్క ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి నమూనా కంపెనీ యొక్క వెబ్‌సైట్ (https://www.andhracements.com) మరియు నేషనల్ స్టాక్ ఎక్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ (www.nseindia.com) మరియు బిఎస్ఇ లిమిటెడ్ (www.bseindia.com) పై పెట్టుబడిదారులకు అందుబాటులో కలదు.
3. మార్చి 31, 2024 తో ముగిసిన త్రైమాసికం కొరకు అంకెలు, వరుసగా మార్చి 31, 2024తో ముగిసిన సంవత్సరం కొరకు మరియు డిసెంబరు 31, 2023 తో ముగిసిన తొమ్మిది నెలల కొరకు ఆడిట్ చేయని సంవత్సరం నుండి తేదీకి ప్రచురించబడిన ఫలితాలు ఆడిట్‌చేసిన ఆర్థిక అంశాల యొక్క బ్యాలెన్సింగ్ అంకెలుగా ఉన్నవి. ఇవి చట్టబద్ధమైన ఆడిటర్లచే పరిమిత సమీక్షకు లోబడి ఉన్నవి.

ఆంధ్రా సిమెంట్స్ లిమిటెడ్ కొరకు
సం/- డా॥ ఎస్. ఆనంద్ రెడ్డి
మేనేజింగ్ డైరెక్టర్

ప్రదేశం : హైదరాబాద్
తేది : జులై 18, 2024

